ఆదాయం : 05

వ్యయం: 04

# రాశిఫలాలు

గౌరవం: 14

అ గౌరవం: 02

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**ధనుస్సురాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము చాలా బాగుంది. అనుకూలమైన గురుగ్రహ ప్రభావం చేత చాలా విషయాలలో విజయం సాధిస్తారు. జీవితాశయ సాధనకు సంబంధించి మీ మనస్సులో వున్న కోరిక నెరవేరుతుంది. సంవత్సర ద్వితీయార్థం కన్నా ప్రథమార్థం బాగుంది. గురువు పంచమ, షష్ఠమస్థాన సంచారం, రాహువు, వ్యయ ఏకాదశ సంచారం, కేతువు షష్ఠమ పంచమ స్థాన సంచారం, శని లాభ దశమ స్థాన సంచారం, సూర్యచంద్ర గ్రహణాలు గురు, శుక్రమౌఢ్యములు ప్రధాన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. ప్రథమార్థంలో ఉన్నటువంటి ఉత్సాహాన్ని ద్వితీయార్థంలో కొనసాగించగలిగితే మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తారు. విద్యాసంబంధమైన విషయాలు, విద్యాసంస్థలకు సంబంధించిన విషయాలు పోటీ పరీక్షలకు సంబంధించిన విషయాలు సానుకూల పడతాయి. మంచి ఉద్యోగము లభిస్తుంది. కుటుంబ ప్రతిష్ఠను నిలబెడతారు. పెద్దల సంతోషానికి కారణం అవుతారు. కొన్ని ముఖ్యమైన బరువు, బాధ్యలతని కుటుంబ సభ్యులంతా ఐకమత్యంగా ఉండీ ఆ బాధ్యతలన్నీ సక్రమంగా నిర్వహిస్తారు. యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యం పట్ల మక్కువ చూపిస్తారు. అయితే వాటివల్ల ఆశించినంత ప్రయోజనాలు ఉండవు. టీచింగ్‌వృత్తిలోను, విద్యాసంస్థల నిర్వహణలోను మీకు మంచి పేరు ప్రఖ్యాతలు ధనం లభిస్తాయి. తాత్కాలిక స్కీం వల్ల లాభపడతారు. అలాంటి వ్యాపారాలు కలిసి వస్తాయి. మీరు మాత్రం ఎలాంటి స్కీంలో చేరవద్దు. గణిత విద్యకు సంబంధించి విశేషంగా కృషి చేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఎంతోకాలంగా వున్న ఓ సమస్యను పరిష్కరిస్తారు. ఉన్నత విద్యా కోర్సులను అభ్యసిస్తారు. స్కాలర్‌షిప్‌లు లభిస్తాయి. సంఘంలో పలుకుబడి కలిగిన వారి అండ, ఆశీస్సులు లభిస్తాయి. విదేశాలకు వెళతారు. ఉద్యోగాలు చేస్తారు. చదువుకుంటారు. దారిద్ర్యానికి దూరంగా కుటుంబాన్ని ఉంచాలనే ఉద్దేశ్యంతో దివారాత్రులు కష్టపడి ధనాన్ని కూడబెడతారు. గతంలో కొనుగోలు చేసిన ఓ స్థిరాస్థి అమ్ముడు పోకుండా ఇబ్బంది పెడుతుంది. నూతన గృహం ఏర్పడుతుంది. సమాజంలో స్థాయి గౌరవం పెరుగుతుంది. ఉన్నంతలో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతారు. తీర్థయాత్రలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో మానవీయ కోణంలో మీరు గడుపుతున్న జీవనం అందరికి ఆదర్శప్రాయం అవుతుంది. దీర్ఘకాలిక కోర్టు వ్యవహారాలు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో మార్పు ప్రమోషన్, బదిలీ వంటివి సంభవిస్తాయి. కార్యాలయంలో మీ స్థాయి స్థానం పదిలంగా ఉంటాయి. మీరు పనిచేస్తున్న విధానం మీ పై అధికారులకు తప్ప ఇతరులకు నచ్చదు. నూతన వ్యాపారాలు, ఉద్యోగాలు మీ అంచనాకు మించి బాగుంటాయి. విలువైన కొన్ని స్థిరాస్తులు సౌకర్యాలు, వస్తువులు ఏర్పరచుకుంటారు. సంతానం కొరకు ధనం అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. సంతానం యొక్క పురోగతి మీరు ఆశించినంత సంతృప్తిని కలిగించదు. అనేక రకాల ఆలోచనలు మీ అంతర్గతా భావాలు కోపాన్ని అదుపు చేసుకొని మనస్సులో ఓ విధంగా పైకి ఓ విధంగా ఉంటారు. మనస్సు విప్పి మాట్లాడటం వల్ల సమస్యలు వస్తాయని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు. వివాహాది శుభకార్యాలు పూర్తి చేస్తారు. రావలసిన ధనం వసూలు చేసుకోవడానికి అనేక ప్రత్యామ్నాయ

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

మార్గాలు ఎంచుకుంటారు. కుటుంబంలో మరొకరి సంపాదన మొదలవుతుంది. ఇది మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. ఆర్థిక భారం తేలిక అవుతుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. సువర్ణాభరణాల భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలి. చోరభయం పొంచి ఉంది. చిన్నచిన్న రాజకీయ నాయకులతో విభేదాలు వస్తాయి. పోలీస్ స్టేషన్ స్థాయి పరిష్కారాలు ఇష్టం లేకపోయినా ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రేమ వివాహాల పట్ల మీ అభిప్రాయాలు వివాదాస్పదం అవుతాయి. మీ ఎదుగుదలను మీ ఆత్మీయవర్గం, బంధువర్గం సహించలేరన్న కొన్ని సంఘటులు ఋజువు చేస్తాయి. ఇది మీకు అత్యంత ఆశ్చర్యం కలిగిస్తాయి. మీరు దూరంగా ఉండాలనుకున్న వ్యక్తులతోటి మీ కుటుంబ సభ్యులు సన్నిహితంగా ఉండటం మీ మనోవేదనకు కారణం అవుతాయి. ఆంతరంగిక విషయాలలో ఇతరుల జోక్యాన్ని అతికష్టం మీద నిరోధిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో పోటీ పరీక్షలలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. మీకు దక్కవలసిన కొన్ని ప్రయోజనాలకు, గాను, స్వల్పమైన సాంకేతిక సమస్యలు ఏర్పడతాయి. దీని గురించి పెద్దగా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. కాస్త ఆలస్యం అయినా మీ ప్రయోజనాలు మీ చేతికి దక్కుతాయి. వ్యాపారంలో రొటేషన్ బాగున్నా భాగస్వాముల అసమర్థత వల్ల సంస్థకు ఆశించిన లాభాలు రావు. సహోదర, సహోదరీ వర్గానికి చెందిన కొన్ని బాధ్యతలు మీ నెత్తిన పడతాయి. ధర్మాన్ని అతిక్రమించలేక కుటుంబ సభ్యులను ఒప్పించలేక మానసిక ఒత్తిడికి లోనవుతారు. మీకు జరిగిన నమ్మక ద్రోహానికి తగిన ప్రతీకారం తీర్చుకుంటారు. ఉన్నత స్థానాన్ని అధిరోహించడానికి మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలకు అడ్డుపడతారు. పరోక్షంగా వైరివర్గాన్ని జయిస్తారు. మీ ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నాలు జరిగిన అవి తాత్కాలికమే మళ్ళీ మంచి స్థానాన్ని పొందగలుగుతారు. ఆశలు పెట్టుకున్న వర్గం సమయానికి ఆర్థిక సహాయం చేస్తారు. వాస్తవాలకు అతీతంగా ఊహాలోకంలో మీరు తీసుకున్న నిర్ణయాలు సక్రమమైన ఫలితాలు ఇవ్వవు. ఏకపక్ష నిర్ణయాలు కూడా కలిసి రావు. నలుగురితో కలిసి చర్చించి నిపుణుల సలహాలు తీసుకొని మీ ఆలోచనలు అమలు చేయండి మేలు జరుగుతుంది. సంగీత, సాహిత్యాది లలితకళల్లో ఓ మాదిరి గుర్తింపు లభిస్తుంది. ఊరేగింపులు, ఉద్యమాలు, నిరాహార దీక్షలు, సామాజిక పోరాటాలు మొదలైనవి చక్కగా నిర్వహించగలుగుతారు. వాయిదా చెల్లింపుల మీద ఓ స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. ఫాస్ట్‌ఫుడ్స్ వ్యాపారాలు, బేకరీలు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. హోల్‌సేల్ వ్యాపారాలు, సుగంధ ద్రవ్య వ్యాపారాలు బాగుంటాయి. లీజులు పొడిగించబడతాయి. అగ్రిమెంట్స్, లైసెన్సులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆకస్మికంగా ధనం చేతికి రావడం వల్లకొన్ని మొండిబాకీలను తీర్చగలుగుతారు. ప్రేమ వివాహాలు ఫలించవు. కొన్ని పొదుపు పథకాలతో ధనాన్ని మదుపు చేస్తారు. ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యం కాపాడుకోవడానికి అధిక ప్రాధాన్యతను ఇస్తారు. కొన్ని సందర్భాలలో మనస్సును దృఢం చేసుకోవాలి. కొన్ని అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఈ అవమానానికి కారకులు బంధువులు, సన్నిహితులు అవుతారు. మనస్సు కష్ట పెట్టుకోక మనోధైర్యంతో మెలగండి. సమాజంలో మీకంటే తక్కువ స్థాయిలో ఉన్నవారు మీ మాటను ధిక్కరిస్తారు. ఉద్యోగపరంగా మీరు తీసుకునే నిర్ణయాలను కిందస్థాయి ఉద్యోగులు వ్యతిరేకిస్తారు. మీ ముందు పొగడటము, మీ చాటున తిట్టడం కొంతమందికి నిత్యకృత్యం అవుతుంది. గట్టిగా మాట్లాడి సాక్ష్యాధారాలు చూపించి కొన్ని వివాదాస్పదమైన అంశాలను శాశ్వతంగా పరిష్కరించగలుగుతారు. తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉగ్యోగం పర్మినెంట్ అవుతుంది. దీర్ఘకాలికంగా వివాహం కాక, ఇక వివాహం కాదు నాకు వివాహయోగం లేదు అని నిర్ధారించుకున్న వారికి ఈ సంవత్సర ద్వితీయార్థయంలో వివాహం అవుతుంది. పండ్ల తోటలు,

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పూలతోటలు మధ్యస్తంగా లాభిస్తాయి. పూలతోటలతో వ్యాపారం బాగుంటుంది. వ్యవసాయం జరిగే ప్రాంతాలలో వ్యవసాయదారులకు శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. దురుసుగా అహంకారంతో మాట్లాడుతున్న వారికి పద్ధతులు మార్చుకోమని హెచ్చరిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలి. మీ నాయకత్వ లక్షణాల వల్ల మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. భాగస్వాములతో విసిగిపోయి వేరొకరి పేరు మీద మీరు వ్యాపారం ప్రారంభిస్తారు. దీర్ఘకాలికంగా కార్యాలయంలో వేధింపులకు గురి అవుతున్న వారు వేరొక ఉద్యోగ కోసం అన్వేషిస్తారు. కొత్త ఉద్యోగంలో చేరతారు. పూజలు, హోమాధిక్రతువులు చేస్తారు. వైద్యరంగంలోని వారికి, న్యాయరంగంలోనికి వారికి కఠినమైన సవాళ్ళను ఎదుర్కొన వలసిన పరిస్థితి ఏర్పడుతుంది. మీ వృత్తి మీద దుష్ప్రచారం చేసే వాళ్ళు ఉంటారు. ఇది మీకు మానసికంగా చికాకు కలిగిస్తుంది. చేసే ప్రతి పనిని జాగ్రత్తగా ఆలోచన చేసి చేయవలసి ఉంటుంది. మీ జీవితభాగస్వామి తెలియకుండా కొంత ధనాన్ని మీ ఆత్మీయులైన వారికి సహాయంగా అందిస్తారు. ఇన్సూరెన్స్, ఫైర్ ఇన్సూరెన్స్ మొదలైన వాటి వల్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు మొదలైన వారు ఏకాగ్రత కోల్పోకుండా జాగ్రత్త వహించవలసిన కాలము. చిన్నచిన్న చేతి వృత్తులు, చిన్నచిన్న వ్యాపారాలు రియల్ ఎస్టేట్స్ చేస్తున్నవారికి సంవత్సర ప్రథమార్థం కన్నా ద్వితీయార్థంలో మంచి ఫలితాలు సంభవిస్తాయి. ఆధ్యాత్మిక సంబంధమైన వృత్తిలో వున్న వారికి పరీక్షా కాలం. క్రీడారంగంలోని వారికి, కుళ్లు రాజకీయాల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. సినిమారంగంలోని వారికి నిరాశ ఫలితాలు ఉంటాయి. చిత్రకళాకారులకు ఆర్ట్స్ డిజైనింగ్ చేసే వారికి మంచి ఫలితాలు ఉంటాయి. విద్యార్థినీ, విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ మంచి ఫలితాలు సాధించగలుగుతారు. విద్యార్థినీ, విద్యార్థులు మేధాదక్షిణామూర్తి రూపు మెడలో ధరించడం చెప్పదగిన సూచన. ప్రొఫసర్స్, చేతులలో ఉన్న మార్కులు సంతృప్తికరంగా లభించవు. భార్య ఆరోగ్యం గురించి ప్రత్యేకశ్రద్ధ వహించాలి. ఆస్తి పంపకాల విషయంలో మీకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ఉన్నత స్థానాలలో ఉన్నవారు పెద్దలు, గౌరవనీయులు, సమసమాజ నిర్మాణానికే కంకణం కట్టుకున్నాం అని చెబుతున్న పెద్దలు మీ పట్ల అన్యాయమైన తీర్పులను ఇస్తారు. ఎవరో చేసిన పనికి మీరు బాధపడాల్సి వస్తుంది. మనఃక్లేశానికి గురి అవుతారు. మీకు జరిగిన అన్యాయానిన్న ఎవరు ఖండించరు. ప్రేక్షక పాత్ర వహిస్తారు. కాలం అనంతమైనది, చాలా గొప్పది. జరిగిన వాటి అన్నింటికీ సమాధానం చెప్పడానికి కాలం కోసం ఎదురు చూస్తారు. మీ ద్వారా పనులు చేయించుకొని మీ శక్తి సామర్థ్యాలు ఉపయోగించుకొని కొంతమంది వ్యక్తులు ఇవ్వవలసిన ప్రతిఫలం కన్నా తక్కువ ఇచ్చి ఎంతో చేసామని చెప్పుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆ ధనాన్ని మీరు తిరస్కరిస్తారు. వ్యక్తిగతంగా మీ గుడ్‌విల్‌ను పెంచుకోగలుగుతారు. మీరనుకున్నది సాధించడానికి ఏటికి ఎదురీదుతారు. కొంతమేర అనుకూల ఫలితాలు సాధించగలుగుతారు. ఉపశమనం పొందగలుగుతారు. ఆత్మీయులైన వారు వక్రమార్గంలో వెళుతుంటే అడ్డుకొని మంచి సలహాలు చెబుతారు. ఇందువల్ల మీరు విరోధులు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. మీ మాటలు వాళ్ళ చెవికి ఎక్కవు. వాళ్ళ జీవన గమనంలో మార్పురాదు. మరి మాట్లాడితే మీ ఈ దుస్థితికి కారణం నువ్వే అని మిమ్మల్ని నిందించే పరిస్థితి వస్తుంది. గతించిపోయిన వారి జ్ఞాపకార్థం చెప్పుకోదగిన కొన్ని మంచి కార్యాలు చేస్తారు. మాతృసంబంధిత వర్గం నుండి వివాహ సంబంధిత విషయాలు ప్రస్తావనకు వస్తాయి. బంధువర్గం ఐకమత్యంగా పూనుకొని అందరి అభీష్టం మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. మచ్చలేని మనిషిగా పేరు గడిస్తారు. అన్య భాషలపట్ల ఆకర్షితులవుతారు. భాషాజ్ఞానాన్ని పెంపొందించుకుంటారు. ఈ సంవత్సరం చాలా కీలకం అయినది.

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

కొంతమంది ఆత్మీయులతో విడిపోవడం మరికొంతమంది కొత్త వ్యక్తులతో కలవడం జరుగుతుంది. వివాదాస్పద విషయాలలో తలదూర్చి ఓ వర్గానికి దూరం అవుతారు. మారుతున్న రాజకీయ సమీకరణలకు అనుగుణంగా పావులు కదుపుతారు. మీ ఆత్మీయ వర్గంలో ఒకరిని రాజకీయంగా ప్రోత్సహిస్తారు. మీ అందరు కలిసి కట్టుగా ఐకమత్యంగా నిర్ణయాలు చేసి మీ ఆత్మీయుడిని రాజకీయంగా పైకి తీసుకురావాలని నిర్ణయించుకుంటారు. న్యాయస్థానాలలో వివాదాస్పదమైన అంశాలు ఒక కొలిక్కి రాకపోయినా వాయిదా పడుతూ ఉంటాయి. ఇది మీకు అనుకూలించా అంశము.

మీరు మరీ అతి గోప్యంగా వ్యవహరించడం వల్ల మీ ఆంతరింగిక వర్గానికే విసుగు కలుగుతుంది. ఎంతో ఆశపెట్టుకొని చేసిన పనికి తగిన ప్రతిఫలం లభించకపోవడం మనోవేదనకు కారణం అవుతుంది. సమయం కోసం వేచి ఉండడం తప్ప చేయగలిగేది ఏమి లేదని గ్రహిస్తారు. అనవసరమైన వ్యక్తుల గురించి చర్చించడం మీకు సంబంధంలేని విషయాల గురించి బహిరంగ ప్రకటనలు చేయడం మంచిది కాదు. కుటుంబ సమేతంగా విదేశీయానం చేస్తారు. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన విషయాలు సంవత్సర ప్రథమార్థంలో కన్నా ద్వితీయార్థంలో బాగుంటాయి. ఋణాలు ఇచ్చి ఆదుకొని, ఆత్మీయ వర్గానికి విరోధం అవుతారు. భగవత్ అనుగ్రహం వల్ల ఉన్న స్థాయికి ఇబ్బంది లేదని ఆశ పెట్టుకుంటారు. సమాజ స్వరూపం చూసుకుని సందర్భానికి తగిన నిర్ణయాలు తీసుకొని నష్టపోకుండా మీ ప్రయోజనాలను కాపాడుకుంటారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు కొనుగోలు అమ్మకాలకు సంబంధించిన అంశాలు రాజీయత్నాలు పంచాయితీలు, మధ్యవర్తిత్వాలు, ఇవన్నీ మధ్యస్తంగా లాభిస్తాయి. సమాజంలో వివాదాస్పదమైన వ్యక్తులు మీకు సన్నిహితులు అవుతారు. వీళ్ళవల్ల భవిష్యత్తులో ఇబ్బంది వుందని గ్రహిస్తారు. వీళ్ళను ఎలా వదిలించాలో తెలియక ఆలోచనలో పడతారు. మొత్తం మీద ఈ సంవత్సరము ధనుస్సురాశి వారికి మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. శక్తికంకణం ధరించడం, ప్రతిరోజూ నాగసింధూరం ధరించడం చెప్పదగిన సూచన.

**ధనుస్సు రాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ఉత్సాహంతో ముందుకు వెళదాం అని ఎంతగా ప్రయత్నించిన వెనక్కిలాగి శల్య సారథ్యం చేసే వారు అధికం అవుతారు. విద్యాసంబంధమైన విషయాలు విదేశీయాన సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. కుటుంబంలో అందరితో కలిసి ఉన్న మీరు ఒంటరి వాళ్ళు అన్న భావన కలుగుతుంది. స్వయం శక్తితో జీవించాలని భావిస్తారు. ప్రభుత్వ సంబంధమైన పోటీ పరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని పొందుతారు. అయితే ఇది అతికష్టం మీద రెండవ ప్రయత్నంలో సాధ్యపడుతుంది. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు మధ్యస్తంగా ఉంటాయి. అనువంశికంగా, నైతికంగా మీకు రావలసిన ఆస్తిపాస్తుల విషయంలో వివాదం ఏర్పడుతుంది. కీళ్ళ నొప్పులు నైనిక్ సమస్యలు, ఎలర్జీ సమస్యలు ఇబ్బంది పెడతాయి. చాలా కాలంగా ఎదురు చూస్తున్న ఆ శుభకార్యం ముడిపడుతుంది. ఇది మీ మానసిక సంతోషానికి కారణం అవుతుంది. సంతానం మీ మాటను ధిక్కరించడం ఓ సమస్యగా మారుతుంది. సనాతన సంప్రదాయాలకు విలువనిచ్చే మీ మనస్తత్వానికి విరుద్ధంగా సంతానం ప్రవర్తిస్తారు. సహోదర, సహోదరీ వర్గానికి మీ పరపతిని ఉపయోగించి సహాయం చేస్తారు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ లాభిస్తుంది. విద్యాలయంలో మంచి పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. కార్యాలయంలో మీకు అప్పగించిన అదనపు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. ఆర్థికంగా లోటు

Copyright © 2012 mulugu.com All Rights Reserved

ఉండదు, మిగులు ఉండదు.  కళా సాహిత్యసాంస్కృతిక రంగాలలో గుర్తింపు లభిస్తుంది. బ్యూటీ పార్లర్స్ నడిపే వారికి శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. వివాహ విషయమై సొంత నిర్ణయాలు తీసుకొని చాలా మందికి దూరం అవుతారు. ఏది ఏమయిన వివాహ పరంగా మీ సొంత నిర్ణయాలు మీ జీవితానికి మేలు చేయవు.  ఇతరుల మనస్సు, ఆంతర్యం తెలుసుకునే విషయంలో వైఫల్యం చెందుతారు. చాలా విషయాలలో కఠినంగా ప్రవర్తించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. జీవితంలో కొంతమంది వ్యక్తులు దూరం అయ్యే పరిస్థితి వస్తుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దీర్ఘకాలికంగా అనుకుంటున్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. మనోధైర్యాన్ని తెచ్చిపెట్టుకుంటారు.  మీ పదవిని పేరును అడ్డుపెట్టుకుని ఇతరులు ధనం సంపాదించే ప్రయత్నాలు చేస్తారు.  వాటిని గమనించి అట్టివారిని దూరంగా ఉంచుతారు. వ్యాపార పరంగా వచ్చినటువంటి ఓ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. వృత్తి ఉద్యోగాల పరంగా కొంత ఓర్పు పాటించడం అవసరము. కార్యాలయంలోగాని, వ్యాపార ప్రదేశంలో గాని, మీరు కోరుకున్న మంచి మార్పులు క్షణాల్లో రావు. రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవు.  సహనం పాటించాలి. అవివాహితులైన వారికి వివాహ ప్రాప్తి, సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. పునఃవివాహ ప్రయత్నాలు చేసే వారికి, గ్రీన్‌కార్డు కోసం ప్రయత్నించే వారికి అనుకూల ఫలితాలు వస్తాయి.  జ్యేష్ఠ కుమార్తె విషయంలో ప్రత్యేకశ్రద్ధ అవసరం. భార్యాభర్తలకు సంబంధించి కొందరి విషయంలో  శాశ్వతంగా విడిపోవడం జరుగుతుంది. స్త్రీకి స్త్రీయే శత్రువు అన్న సామెత మీ విషయంలో నిజమవుతుంది. మోకాళ్ళ నొప్పుల విషయంలో అశ్రద్ధ వహించకండి. కొన్ని డాక్యుమెంట్స్ బయటపడడం వలన  మీకు ఆకస్మికంగా ఓ స్థిరాస్థి లభిస్తుంది. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీ దేవి పూజ చేయడం, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

MULUGU.COM

www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748

Copyright © 2012 mulugu.com All Rights Reserved